# ఆవేదన

[ ఈవ్యాసంలో మొదటినుంచి తుదివరకు కరుణరసం తొణికిసలాడుతూవుంది. ఇందలి వ్యక్తి విచారంతో భారమైన హృదయంతో వున్నాడు, ఐనా ప్రకృతిలో అతనికి విషాదమూ, వినోదమూ అనే ద్వంద్వాలు రెండూకూడా కానవచ్చాయి. అతడు వినోదాన్ని చూస్తాడు. అంతే. దానిని అనుభవించి ఆనందించే స్థితిలోలేడు అతడు. విషాదాన్ని మాత్రమే కాకుండా అనుభవిస్తాడు. అందులోనూ కష్టాలు ఒంటిగా రావు. ఉద్యోగం ఊడింది; భావమరిది పంచత్వమొందాడు. రచనసంగ్రహమైనది. ఐనా కరుణరసం లెస్సగా పోషింపబడింది.

—సంపాదకుడు.]

రచయిత:

## మోతుకూరు వెంకటేశ్వర్లు

అత్తగారింటివద్దనుండి అయిదు రోజులు ఆలశ్యంగా వచ్చినందుకు, —వద్దన్నాడు శేటు.

పనిపోయినందుకు, విచారంగా— సాయంత్రం 'కృష్ణ'వద్దకు వెళ్ళాను.

—సూర్యుడు అస్తమించినా ఇంకా చీకటి పడలేదు!

'స్లో'-లెవల్‌లోవున్న కట్టపై కూచున్నాను-దూరంగా చూస్తూ!

—వినీలాకాశం వంగిపోయి, మసకమసకగ కనుబడుతున్న కొండలపైనుండి, భూదేవితో మాట్లాడుతుంది- తెల తెలపోతూ, జాలిగ!

—కొండలు కూడా తమనిస్పృహను తెలియబరుస్తున్నై!

నిండుగ ప్రవహిస్తున్న కృష్ణానది, రోదనచేస్తూ ఆనకట్టమీదుగ, క్రిందకు జారి వేగంగా పరుగెత్తుకుంటూ నాకెదురుగ వస్తుంది.

—పైకిపోయి, 'స్లో' లెవల్ కట్టపైని అయోమయంగ చూస్తూ కూచున్న నన్ను- చూచేందుకు, ఎత్తైన ఆకట్ట కానుకొని, గుసగుస లాడుకుంటూ- మెల్లిగ తిరిగి వస్తున్నై వెనక్కు-నీళ్ళు.

ఆనకట్టకు క్రిందుగ, దూరం దూరంగావున్న ఎలక్ట్రిక్ లైటు స్థంబాలు- సగంవరకు మునిగిపోయామన్న భయంతో- బిక్కు-బిక్కు-మంటూ విచారాన్ని తెలియబరుస్తునై!

కృష్ణానదిలో, మునగకవున్న పచ్చగడ్డి - తుంగ, నదినిజూచి - మూల్గుతునై- పెద్దగా!

తెలుగువీరులు, శత్రువులను చంపేందుకు పరుగెత్తినట్లు- కోపముతో ఎత్తుగలేస్తూ- కెరటాలు మహావడిగా ముందుకు పరుగెత్తుతునై!—

మేతఏమీ దొరకలేదు కాబోలు- నదిలోకి నిక్కి- నిక్కి- చూస్తుంది'పోలు' పై కూర్చుండికొంగ.

సీతానగరపు కొండ—యింద్రకీలాద్రి, నదికి చోటిచ్చి- విడిపోయినామని,- బిక్క మొగంతో, తెల్లపోతునై!

—నిండు ప్రవాహాన్నిచూచి, భయంతో పరుగిడే పాములా— తెల్లగా వంకరతిరిగి, పరుగెత్తుతుంది గుంటూరురోడ్డు!

"చెవర్లెట్" కార్లమీద పోకుగా వచ్చిన వుద్యోగస్థుల్ని చూచి- రెపరెపమంటుంది గాలి- చల్లగా.'

—బూటకపు 'జగం'ను గురించి- వింతగా మాట్లాడుకుంటున్నారు కట్టపైని కూచున్న ప్రజలు!

పరుగెత్తుకుంటూ వచ్చే నదీమతల్లి ఘోష!

— తెల తెలపోతున్న వినీలాకాశం!—

కంఠంవరకూ మునిగి 'బిక్కు-బిక్కు-' మంటున్న ఆస్థంబాలు! మతాబాకాలుస్తూ- విడిపోయిన, యింద్రకీలాద్రి- సీతానగరపు కొండలు!—

లంకలో, దూరంగావుండి నిద్రాతిలాగు చూస్తున్న ఆచెట్లు!

నీటి ఆవేదన—

[౧౮-వ పేజీ మూడో కాలంలో,

పించారు పరభోజనప్రియులైన ద్విజులు. అక్కడ వున్నకొంతమంది షావుకార్లముఖాల్లోమాత్రం రవంత కించ కనబడుతోంది ; రేపటి నించి వెయ్యమంది బ్రాహ్మణుల సమారాధనకూ అయేఖర్చు వాళ్ళ నెత్తిమీదనే గదా పడుతుంది!

బ్రాహ్మలకి సంతర్పణ

ఇలాగ భగవంతుడు ఒక మనిషిని ఆవేశించడమనే విషయం శుద్ధ అబద్ధమని త్రికరణశుద్ధిగా విశ్వసిస్తాను నేను. కొంతమంది ఆ విధంగా నటిస్తారు, తాము మహా భక్తులని ప్రజలనుకోవాలని. మరి కొంతమంది ఒకానొక స్వప్రయోజనము కోసం అట్లు నాటకం ఆడతారు. వుదాహరణంగా— ఒక గృహస్థుకు కొడుకుపుట్టాడనుకోండి; భార్యకు తన తండ్రిపేరు పెట్టాలనీ, భర్తకు తనతండ్రిపేరు పెట్టుకోవాలని వుంటుంది. బ్రతిమాలిగాని, భయపెట్టిగాని తన యిచ్ఛ సాగించుకునే శక్తిలేదు భర్తకు. తనమాటే నెగ్గాలనే గడుసుది భార్య. ఏం చేస్తాడు? బాలసారె మహోత్సవం జరుగుతోంటుంది ; నామకరణంవేళ సమీపిస్తుంది. అప్పుడు హఠాత్తుగా గృహస్థుకు కళ్ళవెంట నీళ్లు వెల్లువలుగా ప్రవహిస్తై; ఒడలంతా వొణికిపోతూంటుంది; ఒక మూల్గుడు బైలుదేరుతుంది. చివరకు ఏమి తేలుతుందంటే — సత్యనారాయణస్వామి ఆయన్ను ఆవేశించి, కుఱ్ఱవాడు తన ప్రసాదంవల్ల పుట్టినవాడు కావడంవల్ల తన పేరు పెట్టుకోవలసిందనిచెప్పి, అలా పెట్టుకోకపోతే తనకు కోపం వస్తుందని బెదరించి వెళ్ళిపోతాడు. ఈతంత్రంతో భార్య లొంగిపోతుంది ; కుఱ్ఱవాడికి సత్యనారాయణ అనే పేరు పెట్టడానికి ఒప్పుకుంటుంది. భర్త లోలోపల సంతోషిస్తాడు, తన తండ్రి పేరు కుఱ్ఱాడికి వుంచగలిగేను గదా అని.

మనోమయ ప్రపంచం

మరొకరకం మనుష్యులు — అంటే శారీరకంగాను, మానసికంగాను దుర్బలులూ; వొడలు మరచి పడిపోవడమే భక్తికి పరమావధి అనుకునేవారూ కొందరున్నారు. వీళ్ళకు ఇలాంటి భజన సమయాల్లో—వట్టి వుద్రేకులు కావడంచేత— శరీరస్మృతి నిజంగానే తప్పిపోతుంది. తప్పిపోయి కామమయి మనోమయ ప్రపంచాల్లోకి వొకచూపు చూడగలుగుతారు. కాని భౌతికశరీరం అవశమై వున్నందుచేత వాళ్ళకా ప్రపంచాల్లో కలిగే అనుభవాలు సంపూర్ణంగా, విశదంగా వుండక మామూలు ప్రజలకు వచ్చే కలలవలె మధ్యమధ్య తెగిపోతూ, అవక తవకగా, మెళుకువ వచ్చాక సగం మఱుపు తగిలేటటువంటివిగా, దురవగాహంగా వుంటై. భౌతిక శరీరం స్వవశంలో వుంటేతప్ప కామమయ మనోమయ ప్రపంచాల్లో కనిపించే దృశ్యాలూ, వినిపించే శబ్దాలూ మేదస్సులో అంకితమైన మనకు పూర్తిగా అవగాహన కావు. విస్మృతిలోవుండి వొడలు పూనిందని చెప్పేమాటలన్నీ పిచ్చివాళ్ళ వాగుడువలె, గుణం పుట్టినవాళ్ళ ప్రలాపాలవలె వుంటవి. కాబట్టి ఆఖరుకు భగవత్తత్వము అనుభవము కావలసివచ్చినా అది భౌతికశరీరముగానే కావాలి. విస్మృతికాదు మనం కోరుకోవలసినది; సర్వాంకషమై మొక్కవోని ప్రజ్ఞ—నిద్రలోకూడా జాగ్రదవస్థ కావాలి మనకు......

.......................

ఇలాగ ఏమేమో భావాలు గది చేరుకున్నా నన్ను విడిచిపెట్టలేదు. నిద్రపోయినా అవే ఆలోచనలు.

---

౧౯-వ పేజీ తరువాయి]

## ఆవేదన

నిట్టూర్పు పుచ్చుతూ కూచున్ననాకు- అవగాహన కాలేదు- ఏమిటో మరి ఆప్రకృతి ఆవేదన!

... ... ...

"ఏమొరా!- అలావున్నా వేం?" అంటూ—వీపును తట్టాడు, నారాయణ!

ఏముందిరా ?- అంటూ కళ్ళల్లోకి కాంతిని తెచ్చుకొని- కొద్దిగ కదిలా,- అవతలకు.

కూర్చుంటూ, "మీ బావమరిది 'సుబ్బారావు' చనిపోయాడు" అని- జేబులోంచి కాగితం తీసి చూపాడు.

... ... ...

తెల్లపోయి, చూస్తూ- స్థంబించిపోయాను అలానే!—